ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 27.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నాలుగవ ఇండియా ఎనర్జీ వీక్ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు దక్షిణ గోవాలో వర్చువల్ గా ప్రారంభిస్తారు.

2. పార్లమెంట్ సమావేశాల నేపధ్యంలో సభ కార్యకలాపాలపై చర్చించేందుకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈరోజు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

3. భారత్ పర్వ్ ఉత్సవం భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని బలోపేతం చేసే వేదిక అని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

4. వడోదరలోని BCA స్టేడియంలో రాత్రి జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ముంబై ఇండియన్స్ 15 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**INDIA ENERGY WEEK-GOA**

నాలుగవ ఇండియా ఎనర్జీ వీక్ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు దక్షిణ గోవాలో వర్చువల్ గా ప్రారంభిస్తారు. అనంతరం ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి , UAE మంత్రి డాక్టర్ సుల్తాన్ అహ్మద్ అల్ జాబర్, కెనడా ఇంధన వనరుల మంత్రి టిమ్ హాడ్గ్సన్ , ఆఫ్రికా, మధ్య ఆసియా

దేశాల మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 120 కి పైగా దేశాల నుండి సుమారు 75 వేల మంది ఇంధన రంగానికి చెందిన నిపుణులు హాజరవుతారు. దేశాల ఇంధన అవసరాలను సుస్థిరం చేయడం, ఇంధన రంగంలోకి భారీ పెట్టుబడులను ఆకర్షించడం , కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి మార్గాలను అన్వేషించడంపై ఈ సదస్సులో దృష్టి సారిస్తారు.

**NSD**

**ALL PARTY MEETING**

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో , కీలక జాతీయ అంశాలు , శాసనసభ కార్యకలాపాలపై చర్చించేందుకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈరోజు ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమై ఏప్రిల్ 2వ తేది వరకు కొనసాగుతాయి. ఈ సమావేశంలో మొత్తం 30 సిట్టింగ్‌లు జరుగుతాయి. మొదటి దశ రేపటి నుండి ఫిబ్రవరి 13 వరకు జరగనుండగా, మార్చి 9 నుండి ఏప్రిల్ 2 వరకు రెండవ దశ సమావేశాలు నిర్వహిస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడంతో సమావేశాలు అధికారికంగా ప్రారంభమవుతాయి

**NSD**

**SHIVRAJ- FARMERS**

కంది, పెసర, మినప వంటి పప్పు దినుసులను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. రైతులకు ఆదాయం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించిన రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం ప్రధాన ఆధారమని , సుమారు 70 శాతం ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగం ద్వారా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్

NSD

**PM-WORLD LEADERS**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ , భూటాన్ ప్రధా నమంత్రి - షె రింగ్ తోబ్గే లకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షుడు మాక్రాన్ ను త్వరలోనే భారతదేశానికి ఆహ్వానించడానికి తాను ఎదురుచూస్తున్నట్లు మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. భారత్-ఫ్రాన్స్ మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. భూటాన్ ప్రధానమంత్రితో పాటు ఆ దేశ ప్రజలకు కూడా నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్, భూటాన్ మధ్య ఉన్న ప్రత్యేక స్నేహ సంబంధాలు , మరింత పటిష్టంగా ఎదుగుతూనే ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**NITIN NABIN-WEST BENGAL**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కొత్తగా నియమితులైన నితిన్ నవీన్ , బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఈరోజు నుండి రెండు రోజుల పాటు పశ్చిమ బెంగాల్‌లో పర్యటి స్తారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం. రేపు దుర్గాపూర్‌లో ఆయన అధ్యక్షత న జరిగే రాష్ట్ర కోర్ టీమ్ సమావేశం లో పార్టీ వ్యూహాలు, రాజకీయ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తారు. పూర్బా బర్ధమాన్ లో జరిగే బర్ధమాన్ విభాగ్ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొని పార్టీ శ్రేణులతో మాట్లాడతారు. మధ్యాహ్నం రాణిగంజ్‌లో జరిగే ఆసన్సోల్ జిల్లా కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. జిల్లా స్థాయిలో పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు.

**NSD**

**BHARAT PARV**

న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఆరు రోజుల పాటు జరిగే జాతీయ సాంస్కృతిక , పర్యాటక ఉత్సవం భారత్ పర్వ్ 2026 ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , కేంద్ర సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ... ఈ ఉత్సవం

భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని బలోపేతం చేసే వేదిక అన్నారు. న్యాయం , స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వాన్ని సంప్రదాయాల ద్వారా ప్రజలకు చేరువ చేయడానికి ఇది ఒక వారధిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. హస్తకళలు, చేనేత, వంటకాల ద్వారా జీవనోపాధిని కల్పిస్తూ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది మద్దతు ఇస్తుందని తెలిపారు.

కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ... ఈ పండుగ ద్వారా సందర్శకులు దేశంలోని సంప్రదాయాలు , జానపద కళలు , చేతివృత్తులు, పర్యాటక ప్రాంతాల గురించి అవగాహన పొందుతారని, తద్వారా దేశ వారసత్వంతో ప్రజల అనుబంధం బలపడుతుందని పేర్కొన్నారు.

**బైట్ ... గజేంద్ర సింగ్ షెకావత్**

34 రాష్ట్రాల పర్యాటక పెవిలియన్లు , 24 కేంద్ర మంత్రిత్వ శాఖల స్టాల్స్ , దేశంలోని ప్రముఖ విద్యా, వివిధ సంస్థలు ఈ ఉత్సవంలో భాగస్వాములు అవుతున్నాయి.

**NSD**

**VAISHNAW-AKASHVANI**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న 'మన్ కీ బాత్' కార్యక్రమం దేశ వ్యాప్తంగా ప్రజలు చేస్తున్న అద్భుతమైన కృషిని గుర్తించి ప్రోత్సహించే వేదికగా మారుతోందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి మాట్లాడారు. 'మన్ కీ బాత్' కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానితులైన వారితో మంత్రి సమావేశమయ్యారు. ప్రజలు చేస్తున్న ఎన్నో మంచి పనులను దేశం ముందు కు తీసుకువచ్చే మాధ్యమంగా 'మన్ కీ బాత్' నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

NSD

**REV. NT. CRICKET-WPL**

వడోదరలోని BCA స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌లో

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై - ముంబై ఇండియన్స్ 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఇది ముంబైకి మూడవ విజయం , తద్వారా వారు ప్లేఆఫ్ రేసులో నిలిచారు. నాట్ సివర్-బ్రంట్ అజేయ సెంచరీతో టాప్ స్కోరర్‌గా నిలిచారు. హేలీ మాథ్యూస్ 56 పరుగులు చేశారు . నాట్ సివర్-బ్రంట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. ఓటమి పాలైనప్పటికీ, RCB ఇప్పటికే 10 పాయింట్లతో ప్లేఆఫ్స్ కు అర్హత సాధించింది. ఈరోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు వడోదరలోని BCA స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ - గుజరాత్ జెయింట్స్ తో తలపడుతుంది.

**NSD**

**SJ MP-I 27.01.2026**

**INDIA ENERGY WEEK-GOA**

Prime Minister Narendra Modi will inaugurate the fourth edition of India Energy Week (IEW) 2026 conclave virtually, which is scheduled to be held in South Goa from today. The Prime Minister will virtually address the delegates after the inauguration. Union Minister of Petroleum and Natural Gas Hardeep Singh Puri, United Arab Emirates' Minister of Industry and Advanced Technology Dr Sultan Ahmed Al Jaber, Canada's Minister of Energy and Natural Resources Tim Hodgson along with senior ministers from Africa, the Middle East, Central Asia and the Global South will attend the inauguration ceremony at Betul village in South Goa district. The IEW will focus on strengthening energy security, mobilising investment and advancing practical, scalable pathways for decarbonisation that can be adapted across economies at different stages of growth. The three day event will have delegations from the Americas, Europe, the Middle East, Africa and Asia-Pacific which will underline the IEW's growing role in global energy diplomacy.The IEW is expected to welcome over 75,000 energy professionals from more than 120 countries.

**PTI/0103HRS**

**SJ MP-I 27.01.2026**

**ALL PARTY MEETING**

Union parliamentary affairs minister Kiran Rijiju has called an all-party meeting at 11 am today to discuss key national issues and legislative business ahead of the Budget Session.The meeting will be held in the main committee

room and is aimed at streamlining legislative business and managing key national issues expected to come up during the session which begins on January 28 and runs until April 2. The first phase is scheduled from January 28 to February 13, while the second phase will run from March 9 to April 2.The Budget Session will feature 30 sittings, with the Union Budget 2026-27 being presented on February 1. President Droupadi Murmu will formally open the session, addressing members of both the Lok Sabha and Rajya Sabha.

**ANI/0032HRS**

**SJ MP-I 27.01.2026**

**BHARAT PARV**

Lok Sabha Speaker Om Birla and Union Culture and Tourism Minister Gajendra Singh Shekhawat have inaugurated the six day national culture and tourism festival Bharat Parv 2026 at Red Fort in New Delhi. During the event, yesterday, Mr Birla said that this festival will serve as a platform in strengthening India's cultural heritage. He said that through this festival people will get to witness the culture of different states and regions. Mr Birla added that this initiative will play a crucial role in increasing tourism potential of the nation.

**Byte- Om Birla (in GNR mail)**

The Lok Sabha Speaker highlighted the ideas of Constitution which are justice, liberty,eqaulity and fraternity. He added that the Bharat Parv will serve as a bridge between these ideals and public, making constitutional values accessible through tradition and shared experience. Mr Birla asserted that the festival will support the vision of Aatmanirbhar Bharat by generating livelihoods through handicrafts, handloom and cuisine.

Speaking on the occasion, Culture and Tourism Minister Gajendra Singh Shekhawat noted that through this festival, visitors will gain a deeper understanding of country's traditions, folk arts, crafts, cuisines, and tourism destinations, thereby strengthening people's connection with the nation's heritage.

**Byte- Gajendra Singh Shekhawat (in GNR mail)**

The event will see participation from 34 State Tourism Pavilions and 24

Central Ministry stalls and leading institutions and organisations from across the country.

**<><>SHIVANG/AMAN/0413/HRS**

**SJ MP-I 27.01.2026**

**NITIN NABIN-WEST BENGAL**

BJP's newly-appointed National President Nitin Nabin will be on his first official visit to West Bengal for two days from today. During the visit he will participate in a series of key organisational meetings aimed at strengthening the party's grassroots framework ahead of the state assembly elections. Mr. Nabin will chair a State Core Team Meeting in Durgapur tomorrow, focusing on organisational strategy, political roadmap, and upcoming programmes.

Tomorrow, he will attend the Bardhaman Bibhag Karyakarta Sammelan at Chitralaya Mela Maidan, Purba Bardhaman, where he will interact with party workers. Later in the afternoon, he will participate in the Asansol District Karyakarta meeting in Raniganj, where he will address the organisational issues and guiding the party workers at the district level.

**ANI/0411/HRS**

**JEETENDRA NP-I 26.01.2026**

**PM-WORLD LEADERS**

Prime Minister Narendra Modi thanked French President Emmanuel Macron and his Bhutanese counterpart, Tshering Tobgay, for extending their wishes on the 77th Republic Day of India. In a social media post, Mr Modi said that he looks forward to welcoming President Macron to India soon and further deepening and diversifying the India-France strategic partnership. Thanking his Bhutanese counterpart and the people of Bhutan, the Prime Minister said that he hopes the special bonds of friendship and the unique ties between India and Bhutan will continue to grow from strength to strength.

**<><>PALLAVI/ 2146HRS**

**TRIPTI EP-I 26-01-2026**

**SHIVRAJ- FARMERS**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today

announced that the government is working to ensure 100 per cent procurement of pulses including toor, masoor and urad at Minimum Support Price to guarantee fair returns to farmers. The Minister said this while interacting with the farmers specially invited by the Government on the occasion of the 77th Republic Day in New Delhi.

Mr Chouhan said that agriculture remains the backbone of the Indian economy, with nearly 70 per cent of the population dependent directly or indirectly on farming and allied activities. He said India has become the world's largest rice producer, overtaking China, and added that restrictions on rice exports have been removed, leading to better prices for farmers, particularly for basmati rice. The Minister added that to protect domestic growers, the government has also imposed a 30 per cent import duty on pulses.

Mr Chouhan said the Pradhan Mantri Fasal Bima Yojana is being further strengthened. He said the government is considering extending insurance coverage to crop losses caused by wild animals and waterlogging. He also announced that insurance companies will be liable to pay 12 per cent interest if claim payments are delayed beyond the stipulated period.

Highlighting digital reforms, the Minister said Farmer ID is being introduced as a unique identity for farmers to simplify access to loans, insurance and welfare schemes, while reducing paperwork and delays through satellite-based crop assessment. He also announced stricter action against fake seeds, fertilisers and pesticides, stating that penalties will be increased up to 30 lakh rupees, along with provisions for imprisonment for serious violations.

**(S/B- SHIVRAJ SINGH CHOUHAN =20)**

Mr Chouhan said, scientific research has been intensified through the Viksit Krishi Sankalp Abhiyan, with ICAR teams working on crop disease prediction, post-harvest losses and improving shelf life of perishable produce.

<<>> ISHANI/ 1635

**TRIPTI EP-I 26.01.2026**

**VAISHNAW-AKASHVANI**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said, Prime Minister Narendra Modi's Mann ki Baat Programme is emerging as a platform that recognizes and amplifies the positive contributions of people from every

section of society across the country. The Minister said this on the occasion of Republic Day celebration at Akashvani Bhawan in New Delhi today.

During the event, Mr Vaishnaw interacted with special invitees of the Mann ki Baat programme who also attended Republic Day celebration at Kartavya Path this morning. Talking to media, the Minister highlighted that Mann ki Baat programme by the Prime Minister is serving as the medium to bring light to the positive work being done by the people.

**BYTE- ASHWINI VAISHNAW**

**<<https://x.com/airnewsalerts/status/2015712827886248415?s=20>>**

At the event, Minister of State for Information and Broadcasting Dr L Murugan, Secretary Information and Broadcasting Sanjay Jaju, Prasar Bharti CEO Gaurav Dwivedi and Director General Akashvani Rajeev Kumar Jain along with other dignitaries were also present.

**SAKLEN/SHIVANG/ROHAN/1650**

**JEETENDRA NP-II 26.01.2026**

**REV. NT. CRICKET-WPL**

In the Women's Premier League (WPL) Cricket, Mumbai Indians defeated Royal Challengers Bengaluru by 15 runs at BCA Stadium in Vadodara tonight. With their third win in the ongoing season, MI still have a chance of making it to the playoffs. On the other hand, RCB have lost two consecutive matches, and their wait to qualify for the final continues. Chasing a target of 200 runs set by Mumbai Indians, Royal Challengers Bengaluru made 184 for 9 in the stipulated 20 overs. For Mumbai Indians, Hayley Matthews scalped three wickets, Shabnim Ismail and Amelia Kerr took two wickets each and Amanjot Kaur claimed a wicket. Earlier Royal Challengers Bengaluru won the toss and elected to field. Put into bat first, Mumbai Indians scored 199 for 4 in the stipulated 20 overs. Nat Sciver-Brunt unbeaten 100 was the highest scorer for Mumbai Indians while Hayley Matthews also made valuable 56 runs. Nat Sciver-Brunt was declared Player of the Match. For Royal Challengers Bengaluru, Lauren Bell took two wickets, while Nadine de Klerk and Shreyanka Patil took a wicket each. Mumbai have 6 points from 7 matches while RCB, who have already made it to the playoffs, have recorded 10 points from 7 games.

Tomorrow, Delhi Capitals will take on Gujarat Giants at BCA Stadium in

Vadodara at 07:30PM.
CRICBUZZ/NET/2359HRS